
సివరేజ్ పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ పి.విజయారెడ్డి

సివరేజ్ పనుల్లో నాణ్యత పాటించాలి

పంజాగుట్ట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): సివరేజ్ పైప్‌లైన్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి అన్నారు. తుమ్మలబస్తీలో చేపడుతున్న సివరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను జలమండలి మేనేజర్ నదీమ్‌తో కలిసి ఆమె శుక్రవారం పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా వెంటనే మట్టి కుప్పలను తొలగించాలని, మిగతా ప్రాంతాల్లో పైప్‌లైన్ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ఆమె సూచించారు. వారి వెంట స్థానిక నాయకులు ఉన్నారు.


అదనపు అంతస్తులను పరిశీలిస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

అనుమతి లేని అదనపు అంతస్తుల కూల్చివేత

సనత్‌నగర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్ పరిధిలోని జెక్ కాలనీలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అదనపు అంతస్తులను జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. జెక్‌కాలనీ ప్రధాన రహదారి సమీపంలో ఓ భవన యజమాని రెండు అంతస్తులకు అనుమతి తీసుకొని, నాలుగు అంతస్తులు నిర్మించాడు. నిర్మాణ పనులకు అనుమతి లేకపోవడంతో జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు, సనత్‌నగర్ పోలీసుల సహకారంతో శుక్రవారం కూల్చివేతలు ప్రారంభించారు. అంతే కాకుండా భవనం నిర్మించిన భూమిపై కూడా యజమానుల మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్నారని జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు అందింది. ఈ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.


ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఉన్నతాధికారులు

ఫాస్ట్ డ్రైవ్.. లాస్ట్ డ్రైవ్ కావొచ్చు

● యువతకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన

ఖైరతాబాద్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఉజ్వల భవిత ఉన్న విద్యార్థులు వాహనాలు నడిపే సమయంలో సంయమనం పాటించాలని, ఇంట్లో తమ వారు వేచి చూస్తారనే ఆలోచనతో ఉండాలని ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం లక్డీకాపూల్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) కళాశాల విద్యార్థులకు టీటీఐ ఏసీపీ శంకర్ రాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. దీనికి సెంట్రల్ జోన్ ట్రాఫిక్ అదనపు డీసీపీ మహమ్మద్ షాకీర్‌హుస్సేన్ అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. యవత ఎక్కువగా ఓవర్‌స్పీడ్, రాంగ్‌రూట్, సెల్ ఫోన్ డ్రైవ్‌లె చేస్తున్నారని, రేసింగ్‌లు, స్టంట్‌లు చేస్తూ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే కలిగే నష్టాలపై ఏసీపీ శంకర్ రాజ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. సెంట్రల్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ ఎన్‌బి రత్నం, సైఫాబాద్ ట్రాఫిక్ సీఐ రాజశేఖర్, ప్రిన్సిపల్ కె.రఘువీర్ పాల్గొన్నారు.


చౌకధరల దుకాణాన్ని సందర్శించిన మంత్రి అనిల్, కమిషనర్ సాజిత్‌బాబు

పౌరసరఫరాల శాఖ ఈ-పాస్ విధానం భేష్

పంజాగుట్ట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో పౌరసరఫరాల శాఖ ప్రవేశపెట్టిన ఈ-పాస్ విధానం బాగుందని తమ రాష్ట్రంలో కూడా అమలు చేయడానికి ప్రయత్నిస్తామని కేరళ ఆహార, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ శాఖ మంత్రి జీఆర్ అనిల్ అన్నారు. శుక్రవారం పంజాగుట్ట పీఎస్ వెనుకాల ఉన్న చౌకధరల దుకాణం 750ని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.సాజిత్ బాబుతో కలిసి సందర్శించారు. హైదరాబాద్ జిల్లా డీసీఎస్‌ఓ రమేష్, నిర్వాహకుడు పి.దేవేందర్‌లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఏసీఎస్‌ఓ సరస్వతి, సర్కిల్ 7 అధికారి తుక్య నాయక్, డిప్యూటీ తహసీల్దార్ అలీ, ఇన్‌స్పెక్టర్ నందరాజ్ ఉన్నారు.

వైద్యం కోసం లక్ష మంజూరు


అనుమతి పత్రాన్ని బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని

బేగంపేట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ నియోజకవర్గంలోని బేగంపేటకు చెందిన జువేరియా ఫాతిమా ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేని కారణంగా సమస్యను స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు వివరించడంతో ప్రభుత్వం ద్వారా ఆమె చికిత్స కోసం లక్ష రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. మంజూరు పత్రాన్ని సదరు కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత టి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సీనియర్ టీడీపీ నాయకుడి మృతి


శ్రీనివాస్

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ హేమావతినగర్‌కు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు జి.శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం వికటించడంతో గురువారం రాత్రి మృతి చెందారు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి ఉన్నారు. ప్రస్తుతం ఆయన హేమావతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన మృతికి పలు పార్టీల నాయకులు, ప్రముఖులు సంతాపం తెలియజేశారు. శుక్రవారం పాండురంగనగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి.

బ్యాలెన్స్ లేదని సెల్‌ఫోన్ అడిగి పరార్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కుటుంబసభ్యులతో మాట్లాడాలని సెల్‌ఫోన్ అడిగి తీసుకొని పారిపోయాడో వ్యక్తి. బంజారాహిల్స్ ఉదయ్‌నగర్‌కు చెందిన జి.దినేష్ బేకరీలో పని చేస్తున్నాడు. ఈనెల 1 రాత్రి జహీరానగర్ నుంచి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన సెల్‌ఫోన్‌లో బ్యాలెన్స్ లేదని చెప్పి దినేష్‌ను ఫోన్ అడిగి తీసుకున్నాడు. మాట్లాడుతున్నట్లు నటిస్తూ సెల్‌ఫోన్ తీసుకొని పారిపోయాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం


మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు

బోరబండ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కర్పూర్‌ఠాగూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన సందర్భంగా బోరబండ బస్టాప్ వద్ద ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్, నాయకులు షర్మిలాజాదవ్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

తుది దశలో దళిత్ అధ్యయన కేంద్రం

● దళితులకు అందుబాటులోకి రానున్న ప్రత్యేక భవనం

● రూ.21 కోట్లతో నిర్మాణం


ఎస్సీఆర్‌హిల్స్‌లో నిర్మిస్తున్న దళిత్ అధ్యయన కేంద్రం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): దళితుల అభ్యున్నతి, సాధికారత కోసం కృషి చేసేందుకు రహ్మత్‌నగర్‌లోని దళిత అధ్యయన కేంద్రం అందుబాటులోకి రానుంది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ భవనం ప్రస్తుతం తుదిదశ మెరుగులు దిద్దుకుంటోంది. నిర్మాణం పూర్తి చేసుకుని కొద్ది కాలంలోనే కార్యాకలాపాలకు వేదికగా నిలవనుంది. సుదీర్ఘంగా సాగిన ఈ భవన నిర్మాణం ఆలస్యంగా పూర్తవుతున్నా ఆధునికతతో పాటు ఎన్నో ప్రత్యేకతలతో సర్వాంగ సుందరంగా అన్ని తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి రానుంది. 2016లో 21 కోట్లు రూపాయల వ్యయంతో నాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ (సీడీఎస్) భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. దళిత అధ్యయన కేంద్రం ప్రత్యేకలు, భవిష్యత్తులో ఈ భవనంలో జరగబోయే కార్యకలాపాలు గురించి తెలియజేసే ప్రత్యేక కథనం మీకోసం..


భవనం పై అంతస్తులో అద్దాలతో ఏర్పాటు చేసిన డోమ్

దళితులకు ప్రత్యేక భవనం ఉండాలని..

దళితుల కోసం కృషి చేస్తున్న దళిత అధ్యయన కేంద్రం (సీడీఎస్) గతంలో ప్రైవేటు భవనంలో ఉండేది. అయితే ఈ సంస్థ కృషి వల్ల గతంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ సాధించారు. ఈ నేపథ్యంలో దళితుల కోసం ప్రత్యేక భవనం ఉండాలని అప్పటి ప్రభుత్వం రహ్మత్‌నగర్ ఎస్సీఆర్‌హిల్స్‌లో 1,550 చదరపు అడుగుట స్థలం కేటాయించింది. అంతే కాకుండా రూ.21 కోట్లుకేటాయించి 2016 ఏప్రిల్‌లో శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణం అంతా ప్రీ ఫ్యాబ్రికేటెడ్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టారు. ఒడిస్సా రాష్ట్రంలోని అంగోల్‌లోని జిందాల్ స్టీల్ ఫ్యాక్టరీలో ఉక్కుతో తయారు చేసిన ఆకృతులను ఇక్కడికి తరలించి నిర్మాణంలో వాడారు. నిర్మాణంలో థర్మాకోల్‌ను గోడల మధ్యలో ఉంచి రెండువైపులా ఇనుప మెష్ ఉంచి సిమెంట్ చేసి నిర్మాణం చేపట్టారు. దీని వలన భవన ఉష్ణోగ్రత సాధారణ ఉష్ణోగ్రత కంటే 4 డిగ్రీలు తక్కువగా ఉండటంతో పాటు భవనంలో శబ్ద కాలుష్యం ఉండదని తెలుస్తుంది.

బౌద్ధ నిర్మాణ శైలిలో..

భవనంలో ఎటు చూసినా బౌద్ధస్తూపాలు, ముద్రలతో బౌద్ధ సంప్రదాయం ఉట్టి పడుతోంది. భవనం పైన ఏర్పాటు చేసిన పినాకిల్స్ కారణంగా దూరం నుంచి చూసినా బౌద్ధ నిర్మాణ శైలి ప్రత్యేకంగా కనిపిస్తుంది. భవనం ముందుబాగంలో 26 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. మూడొందల మందితో సమావేశం నిర్వహించే కాన్ఫరెన్స్‌హాల్‌తో పాటు 120 మందికి వసతి కల్పించే అవకాశం ఉంది. దీంతో పాటు అత్యాధునిక గ్రంథాలయంలో దళిత సాహిత్యంతో పాటు వివిధ అంశాలపై అవగాహన కల్పించే గ్రంథాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇవి గాక దళితులపై రాసినవి, లేక దళితులు రాసినవి దాదాపు 10 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 2 లక్షల పుస్తకాలు డిజిటల్‌లో అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 9 అంతస్తులుగా నిర్మాణం జరుగుతున్న ఈ భవనంలో ప్రస్తుతం ఫర్నీచర్ పని సాగుతుంది.


ఆడిటోరియంలో జరుగుతున్న పనులు

ప్రతీ అంతస్తు ప్రత్యేకమే..

- **1వ అంతస్తు:** కాఫీబార్, వెయిటింగ్‌లాంజ్, డైనింగ్, అతిథి ప్రసంగాల గదులు
- **2వ అంతస్తు:** కాన్ఫరెన్స్ హాల్, బోర్డు సమావేశాల గది, వీఐపీ లాంజ్, ధ్యాన మందిరం
- **3వ అంతస్తు:** గ్రంథాలయం, డిజిటల్ గ్రంథాలయం, చైర్మన్, మీడియా గది
- **4వ అంతస్తు:** శిక్షణ, సదస్సుల కోసం వచ్చిన వారి వసతి కోసం 11 షేరింగ్ గదులు
- **5వ అంతస్తు:** మూడొందల మందికి పైగా కూర్చొనే ఆడిటోరియం
- **6వ అంతస్తు:** పురాతన వస్తువులతో పాటు అనేక ప్రత్యేకతలతో మ్యూజియం
- రెండు అంతస్తులు సెల్లార్‌లు, గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్ తదితర అవసరాలకు వినియోగిస్తారు

దళితుల్లో చైతన్యం కోసం కృషి

దళితుల అభివృద్ధి కోసం అన్ని రకాలుగా కృషి చేసేందుకు సీడీఎస్ పని చేస్తుంది. మాది రీసెర్చ్, ట్రైనింగ్ సెంటర్. కాలానుగుణంగా దళితుల అవసరాలు, వారికి కావాల్సిన సహకారం, వారికి అందించాల్సిన చేయూత తదితర అంశాలను పరిశోధించి ఆయా అంశాలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి అందేలా కృషి చేస్తాం. అంతే కాకుండా ప్రభుత్వ పథకాలు ఏమి ఉన్నాయో అవి దళితులకు సక్రమంగా అందుతున్నాయా లేక పక్కదారి పడుతున్నాయా అనే అంశాలపైన నిరతరంగా పరిశీలించి అధికారులు, ప్రజాప్రతినిధులకు అందజేస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 18 వందల మంది దళిత సర్పంచ్‌లున్నారు. వారికి పంచాయతీ అంటే పూర్తిగా తెలియదు. ఇలాంటి అంశాలపై వారికి అవగాహన కల్పిస్తాం. దళితుల అభివృద్ధి కోసం వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, మేధావులతో సదస్సులు, సెమినార్‌లు నిర్వహించటం, దళితుల కోసం వచ్చే ప్రాజెక్ట్‌లకు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టడంలో మా సంస్థ నిరంతరం కృషి చేస్తుంది.



- మల్లేపల్లి లక్ష్మయ్య, సీడీఎస్ చైర్మన్

కృష్ణకాంత్ పార్కులో 'సంస్కార్' విద్యార్థుల సందడి



ఎర్రగడ్డ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని సంస్కార్ ది లైవ్ స్కూల్ చిన్నారులు శుక్రవారం కృష్ణకాంత్ పార్కులో సందడి చేశారు. విహారయాత్రలో భాగంగా చిన్నారులు కృష్ణ కాంత్ పార్కును పూర్తిగా తిరిగి ఆడి, పాడి ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా స్కూల్ ఫౌండర్, సీఈవో ఏ మోహన వంశీ మాట్లాడుతూ.. విద్యార్థుల విజ్ఞానానికి పదును పెట్టేందుకు ఇలాంటి విజ్ఞాన, విహార యాత్రలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. విజ్ఞానయాత్రలో భాగంగా బిర్లా సైన్స్ ప్లానిటోరియం, పంటలు ఎలా పండుతాయి అని తెలుసుకోవడానికి పొలాలను సందర్శించడంతో పాటు సైన్స్ ఎగ్జిబిషన్, మోడల్ రైతు బజార్లను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఏ మధుమతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4న దక్షిణ దిగ్విజయ దీక్ష శోభాయాత్ర

పంజాగుట్ట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మరాఠయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ దక్షిణాదిలోని పలు ప్రాంతాలను జయిస్తూ 1677 సంవత్సరం ఫిబ్రవరి 4న గోల్కొండ కోటకి వచ్చి నెల రోజుల పాటు ఉన్న సందర్భాన్ని దక్షిణ దిగ్విజయ దీక్ష ఉత్సవంగా జరుపుతున్నామని శివ ప్రతిష్ఠాన్ యువ హిందూస్థాన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నితిన్ బాలకృష్ణ చౌగులే తెలిపారు. ఫిబ్రవరి 4న చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం నుంచి వేలాదిమంది శివాజీ భక్తులచే గుల్జార్ హౌస్, సిటీకళాశాల, బేగంబజార్, పురానాపూల్, జియాగూడ, రంగనాథస్వామి ఆలయం, లంగర్ హౌజ్, చోటాబజార్ మీదుగా గోల్కొండ కోట వరకు శోభాయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో శోభాయాత్ర కరపత్రాన్ని సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. హిందూ ధర్మాన్ని దక్షిణాదిలో విస్తరించడానికి శివాజీ మహారాజ్ దక్షిణ్ దిగ్విజయ్ యాత్ర చేపట్టారన్నారు. దీనిలో భాగంగా మొదటిసారి ఆయన గోల్కొండ కోటలో 1677 ఫిబ్రవరి 4 నుంచి మార్చి వరకు నెల రోజుల పాటు బస చేశారన్నారు. అందరూ శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు వై.కృష్ణ, సురేష్ అగర్వాల్, బాబు గురూజీ, మహేష్‌కుమార్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

'కార్యాలయం కోసం సింగరేణి క్వార్టర్ కేటాయించాలి'

బేగంపేట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కొత్తగూడెంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఒక ఆఫీసు కావాలని, అయితే ఆఫీసును ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య శుక్రవారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. కొత్తగూడెంలో సింగరేణికి చెందిన ఖాళీగా ఉన్న క్వార్టర్‌ను ఆఫీసు కోసం ఇప్పించాలని డిప్యూటీ సీఎంను కోరినట్లు పేర్కొన్నారు.


తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా నియమితులైన కొండేటి శ్రీధర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులి రామ్మోహన్.

- యూసుఫ్‌గూడ, ఆంధ్రజ్యోతి

కొలువుదీరిన కొత్త ఇన్‌స్పెక్టర్‌లు


వెంకటేశ్వరరెడ్డి | శ్రీనివాస్ | రాఘవేంద్ర

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం నగర వ్యాప్తం గా ఇన్‌స్పెక్టర్లు బదిలీఅయ్యారు. పశ్చిమ మండలంలో ఉన్న అన్ని పోలీసుస్టేషన్‌ల లో పని చేస్తున్న ఇన్‌స్పెక్టర్లు బదిలీ కాగా కొత్త అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేశ్వరరెడ్డి, ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్‌గా మేకల శ్రీనివాస్, బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా రాఘవేంద్ర బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం సిబ్బందితో రోల్‌కాల్ నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు.

ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా రాజశేఖర్


రాజశేఖర్

ఖైరతాబాద్ : ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.రాజశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి ఖైరతాబాద్ సీఐగా బాధ్యతలు చేపట్టారు.

మధురానగర్ ఇన్‌స్పెక్టర్‌గా సైదులు


సైదులు

యూసుఫ్‌గూడ : మధురానగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.సైదులు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా ఉన్న బి.శ్రీనివాస్ బదిలీపై మాదన్నపేటకు బదిలీ అయ్యారు. 2007 బ్యాచ్‌కు చెందిన సైదులు గతంలో రాంగోపాల్‌పేట, జూబ్లీహిల్స్, సుల్తాన్‌బజార్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో మధురానగర్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు.

● క్రికెట్ విజేత



రికగ్నైజ్‌డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లో నిర్వహించిన అంతర్ పాఠశాలల క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి స్థానం పొంది కప్ గెలుచుకున్న ఖైరతాబాద్ మాస్టర్ టాలెంట్ విద్యార్థులు.

- ఖైరతాబాద్, ఆంధ్రజ్యోతి

'చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి'

పంజాగుట్ట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ జాబితాలో వెనుకబడిన ఉపకులాలను ఆదుకోవడానికి ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎస్సీ 57 ఉపకులాల ఐక్య వేదిక సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వేదిక అధ్యక్షుడు చింతల రాజలింగం, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ చంద్రగిరి రాజమౌళి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, తదితరులు మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల పూర్తయినా ఎస్సీ ఉపకులాల అభివృద్ధి ఆమడదూరంలో ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చేవెళ్లలో నిర్వహించిన సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు వెయ్యి కోట్లతో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అంబేడ్కర్ అభయహస్తం కింద ఉపకులాల కుటుంబాలకు 12 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వేదిక సలహాదారు సంగితపు రాజలింగం, ప్రధాన కార్యదర్శి బి.మంగేష్, కార్యదర్శి పి.పశుపతి, నాయకులు పంబాల రవి, రాచర్ల రాజ దశరథ్, గణేశ్, ఎల్లేష్, ఏర్పుల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేటలో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

● యూటర్న్ చేస్తున్న కారును ఢీకొట్టిన బైక్

● ఒకరు మృతి.. మరొకరికి తీవ్రమైన గాయాలు


మృతి చెందిన రాబిన్

అమీర్‌పేట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): బల్కంపేటలో గురువారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. యూటర్న్ తీసుకుంటున్న కారును పల్సర్ బైకుపై వస్తున్న రాబిన్(24) ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హరిచరణ్ తేజా(23) అనే మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. ఎస్‌ఐ శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నేచర్‌క్యూర్ ఆసుపత్రి సమీపంలో ఉంటున్న ఫిరోజ్ అమీర్‌పేట సత్యం టాకీస్‌లో సెకండ్ షో సినిమా చూసి రాత్రి 12.30 గంటలకు కారులో బల్కంపేట మీదుగా వెళ్తూ సాయిబాబా టెంపుల్ వద్ద యూటర్న్ తీసుకుంటున్నాడు. ఫతేనగర్ నుంచి ఎస్‌ఆర్‌నగర్ వైపు పల్సర్ వాహనంపై వస్తున్న రాబిన్ కారును ఢీ కొట్టారు. బైక్ నడుపుతున్న రాబిన్ తలను బలమైన గాయం తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఇది గమనించి స్థానికులు 108 సమాచారం ఇచ్చారు. వెంటనే చేరుకున్న సిబ్బంది. ప్రథమ చికిత్స చేసి రాబిన్‌తో పాటు గాయపడ్డ హరిచరణ్ తేజాను సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్లు రాబిన్‌ను పరిక్షించి ప్రమాదం జరిగిన చోటే మరణించినట్లు ధ్రువీకరించారు. గాయపడ్డ హరిచరణ్‌కు చికిత్స అందిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికి చెందన యువకులు బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం కోసం వెతుకుతున్నారు. మృతుడి తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిత్వానికి గజ్జెల కాంతం దరఖాస్తు

పంజాగుట్ట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి ఎస్సీ పార్లమెంటు నియోజకవర్గం టికెట్ కోసం తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు గజ్జెల కాంతం శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు పారాలను గాంధీ భవన్‌లో పార్టీ పరిశీలకులకు ఆయన అందజేశారు. పార్టీ అధిష్ఠానం, టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పెద్దపల్లి పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేశానన్నారు.

బీఆర్ఎస్ యూనియన్ నేతలపై వేటు

అధ్యక్షుడిగా రాంబాబు తొలగింపు.. రాజిరెడ్డి ఎన్నిక


వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ కార్మిక విభాగం నేతలపై వేటు పడింది. వాటర్‌బోర్డులో గుర్తింపు యూనియన్‌గా ఉన్న వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రాంబాబును, ప్రధాన కార్యదర్శి బీ.జైరాజ్‌ను, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పీ.నారాయణలను తొలగిస్తున్నట్లు ఆ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్ణయించింది. యూనియన్ అధ్యక్షుడిగా శ్రమశక్తి అవార్డు గ్రహిత కే.రాజిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా మహ్మద్ జహంగీర్, ప్రధాన కార్యదర్శి ఈ.చంద్రశేఖర్, సలహాదారులుగా మహ్మద్ షకీల్, టీవీ లక్ష్మణ్‌కుమార్, జీ.విశ్వనాథం, కోశాధికారిగా బీ.శ్రీనివాస్‌లతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా 12 మంది, చీఫ్ వైస్ ప్రెసిడెంట్లుగా 18 మందిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ కార్మిక విభాగానికి చెందిన ఆ ముగ్గురు నేతలు మినహా మిగతా కమిటీ మొత్తం కొనసాగుతుందని, కొత్తగా ఎన్నికైన యూనియన్ నేతలను వాటర్‌బోర్డు గుర్తింపు సంఘంగా గుర్తించాలంటూ ఈ మేరకు సీఎం కార్యాలయంతో పా టు కార్మిక శాఖ మంత్రి, కమిషనర్, జాయింట్ కమిషనర్, వాటర్‌బోర్డు ఎండీ తదితరులకు లేఖ అందజే సినట్టు యూనియన్ అధ్యక్షుడు కే.రాజిరెడ్డి తెలిపారు. ఇక నుంచి తమ యూనియన్‌లో ఏ రాజకీయ పార్టీ యూనియన్ల నేతలు ఉండరని, వాటర్‌బోర్డు ఉద్యోగులు, కార్మికులతోనే గుర్తింపు యూనియన్ కొనసాగుతుందని రాజిరెడ్డి ప్రకటించారు.



లక్ష రూపాయల మంజూరు పత్రాన్ని బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

వైద్యం కోసం రూ.లక్ష మంజూరు

బేగంపేట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ నియోజకవర్గంలోని బేగంపేటకు చెందిన జువేరియా ఫా తిమా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేని కారణంగా సమస్యను స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు వివరించడంతో ప్రభుత్వం ద్వారా ఆమె చికిత్స కోసం లక్ష రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. మంజూరు పత్రాన్ని సదరు కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేత టి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



టాయిలెట్‌ల ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

టాయిలెట్‌లు ప్రారంభం

రెజిమెంటల్‌బజార్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ నిధులతో మోండా మార్కెట్‌లో బీఓటీ పద్ధతిలో నిర్మించిన నూతన టాయిలెట్‌లను శుక్రవారం కార్పొరేటర్ కొంతం దీపిక ప్రారంభించారు. కుండలు అమ్మే దగ్గర ఉన్న టాయిలెట్‌లు శిథిలావస్థకు చేరడంతో స్థానిక వ్యాపారుల ఫిర్యాదు మేరకు కూలగొట్టి ఆధునిక వసతులతో కొత్తవి నిర్మించినట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు అశోక్, కొంతం నరేష్, సర్వేష్, రామకృష్ణ, దయారాం, నర్సింగరావు, సురేష్‌రావల్, మనోజ్‌రావల్, రాజు, సత్యం, సంతోష్, శ్రీనివాస్, వినయ్, ప్రశాంత్, హరి, నర్సింగ్ పాల్గొన్నారు.



ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు

కర్పూరి ఠాగూర్‌కు భారతరత్న అవార్డు పట్ల హర్షం

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం కర్పూరి ఠాకూర్ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారత రత్న అవార్డును ప్రకటించినందుకు శుక్రవారం మారేడ్‌పల్లిలోని కంటోన్మెంట్ నాయీబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయీబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పిట్ల నగేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు హనుమంతు, తిరుమలేష్, భాస్కర్, లక్ష్మణ్, పార్టీ నాయకులు విష్ణువర్ధన్‌గౌడ్, జగన్మోహన్ ముదిరాజ్, రాజగోపాల్ పాల్గొన్నారు.



కంటోన్మెంట్ ప్రాంతంలోని రాంగోపాల్ ఎన్‌క్లేవ్ రోడ్డుపై ఏర్పడిన గుంతలకు ప్యాచ్ వర్క్ చేయిస్తున్న కర్రె జంగయ్య

ప్రజాసేవ చేయడమే లక్ష్యం : జంగయ్య

బోయినపల్లి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): నిస్వార్థంగా నిరంతరం ప్రజాసేవ చే యడమే తన లక్ష్యమని, ప్రజలకు సేవచేయడానికి ప్రాంతాలు, పరిధిలతో సంబంధం లేదని ఓల్డ్ బోయిన్‌పల్లి జీహెచ్‌ఎంసీ ప్రాంతానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కర్రె జంగయ్య పేర్కొన్నారు. అస్తవ్యస్తంగా, ప్రమాదకరంగా కంటోన్మెంట్ ప్రాంత రహదారులు మారాయంటూ ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం ప్రచురితమైంది. పాతబోయినపల్లికి చెందిన కర్రె జంగయ్యకు స్థానిక కంటోన్మెంట్ ప్రజలు సమస్యను తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన జీహెచ్‌ఎంసీ అధికారులను ఒప్పించి ఇది ప్రాంతాల పరిధిలకు సంబంధించిన సమస్య కాదని, వారిని ఒప్పించి శుక్రవారం కంటోన్మెంట్ ప్రాంతంలోని బోయినపల్లి రాంగోపాల్ ఎన్‌క్లేవ్, స్పెన్సర్ సూపర్ మార్కెట్ ఎదుట ఉన్న బీటి రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయించారు. దీంతో అటువైపు నుంచి రాకపోకలు సాగించిన స్థానికులు తమ వాహనాలు నిలిపి కర్రె జంగయ్యను అభినందించారు.



అరెస్టు చేసిన నిందితులతో సికింద్రాబాద్ రైల్వే పోలీసులు

రైల్వే స్టేషన్‌లో దొంగల అరెస్టు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల నుంచి నగలు దొంగతనం చేస్తున్న భార్యాభర్తల్ని రైల్వే పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన షేక్ రియాజ్(22), స్రవంతి(20) దంపతులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కొంత కాలంగా ప్రయాణికుల బ్యాగుల నుంచి ఆభరణాలు దొంగలిస్తున్నారు. శుక్రవారం రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదస్థితిలో తిరుగుతున్న ఆ దంపతులను రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా స్టేషన్‌లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారు. ప్రయాణికుల నుంచి దొంగలించి న 114 గ్రాముల బంగారు ఆభరణాలు, 10 గ్రాముల సిల్వర్ వస్తువుల్ని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే పోలీసులు వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిత్వానికి గజ్జెల కాంతం దరఖాస్తు

పంజాగుట్ట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి ఎస్సీ పార్లమెంటు నియోజకవర్గం టికెట్ కోసం తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు గజ్జెల కాంతం శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు ఫారాలను గాంధీ భవన్‌లో పార్టీ పరిశీలకులకు ఆయన అందజేశారు. పార్టీ అధిష్ఠానం, టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పెద్దపల్లి పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకున్నట్టు ఆయన తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేశానన్నారు.

చెత్త డంపింగ్ కేంద్రాలుగా ఆరోగ్య కేంద్రాలు

- ఇబ్బందులు పడుతున్న ఆరోగ్యకేంద్రానికి వచ్చే రోగులు
- అధికారులు పరిసరాల శుభ్రతకు చర్యలు చేపట్టాలి



బాపూజీనగర్, బోయగూడ బస్తీ దవాఖానా వద్ద వేసిన చెత్త



బోయగూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పడేసిన చెత్త

పద్మారావునగర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య కేంద్రాల పరిసరాలు చెత్త డంపింగ్ కేంద్రాలుగా మారుతున్నాయి. బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని బోయగూడ, బాపూజీనగర్‌లోని బస్తీదవాఖాన, బోయగూడలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలు చెత్త డంపింగ్ కేంద్రాలుగా మారుతున్నాయి. క్లీన్ అండ్ గ్రీన్ చెత్త రహిత నగరంగా హైదరాబాద్ మహానగరాన్ని తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా జీహెచ్‌ఎంసీ నగరంలోని అన్ని ప్రాంతాలలో చెత్త డబ్బాలను తొలగించి, జీహెచ్‌ఎంసీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాలీల ద్వారా చెత్తను కాలనీలు, బస్తీలలో ఇళ్ల నుంచి నేరుగా సేకరిస్తోంది. దాంతో కాలనీలు, బస్తీల పరిసరాలు శుభ్రంగా మారాయి. ఎక్కువ శాతం ప్రజలు ఇళ్ల వద్దకు వచ్చే చెత్త సేకరించే వాహనాలను ఉపయోగించుకొంటున్నప్పటికీ, కొందరు చెత్తా, చెదారం, నిర్మాణ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పారవేస్తున్నారు. దాంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రాల వద్ద పరిస్థితి మరీ దారుణంగా తయారయింది. జీహెచ్‌ఎంసీ సిబ్బంది రోజూ చెత్తను తొలగిస్తున్నామని చెబుతున్నప్పటికీ పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదు. కొన్ని సందర్భాలలో బాపూజీనగర్ బస్తీ దవాఖానాలోకి ప్రవేశించే మార్గం పూర్తిగా చెత్తా, చెదారంతో నిండిపోవడంతో కేంద్రానికి వచ్చే రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో పాడైపోయిన ఆటోను సైతం ఆస్పత్రి ఎదుట పార్క్ చేశారు. ఆరోగ్య రక్షణ కోసం వచ్చే రోగులకు కేంద్రాల వద్ద అనారోగ్య పరిసరాలు దర్శనమిస్తున్నాయి. ఇటీవలే ఇక్కడ నూతన రోడ్డు నిర్మాణం పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోడ్డు నిర్మాణం కోసం తవ్విన మట్టిని సైతం బస్తీదవాఖానా ఎదుట పోయడం, చెత్త పోగవటానికి మరో కారణంగా నిలుస్తోంది. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆరోగ్య కేంద్రాల పరిసరాల శుభ్రతకు తగిన చర్యలు చేపట్టి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పి.విజయారెడ్డి

సివరేజ్ పనుల్లో నాణ్యత పాటించాలి

పంజాగుట్ట : సివరేజ్ పైప్‌లైన్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి అన్నారు. తుమ్మలబస్తీలో చేపడుతున్న సివరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను జలమండలి మేనేజర్ నదీమ్‌తో కలిసి ఆమె శుక్రవారం పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా వెంటనే మట్టి కుప్పలను తొలగించాలని, మిగతా ప్రాంతాల్లో పైప్‌లైన్ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ఆమె సూచించారు. వారి వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

అనుమతి లేని అదనపు అంతస్తుల కూల్చివేత



అదనపు అంతస్తులను పరిశీలిస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

సనత్‌నగర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్ పరిధిలోని జెక్ కాలనీలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అదనపు అంతస్తులను జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. జెక్‌కాలనీ ప్రధాన రహదారి సమీపంలో ఓ భవన యజమాని రెండు అంతస్తులకు అనుమతి తీసుకొని, నాలుగు అంతస్తులు నిర్మించాడు. నిర్మాణ పనులకు అనుమతి లేకపోవడంతో జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సనత్‌నగర్ పోలీసుల సహకారంతో శుక్రవారం కూల్చివేతలు ప్రారంభించారు. అంతే కాకుండా భవనం నిర్మించిన భూమిపై కూడా యజమానుల మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్నారని జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు అందింది. ఈ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

బాధ్యతల స్వీకరణ



సీఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాసరావు

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మారేడ్‌పల్లి సీఐగా డి.శ్రీనివాసరావు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన తిమ్మప్ప ఓయూ పోలీస్‌స్టేషన్‌కు డీఐగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఓయూ పోలీస్‌స్టేషన్‌లో డీఐగా విధులు నిర్వహించిన 2009 బ్యాచ్‌కు చెందిన డి.శ్రీనివాసరావు మారేడ్‌పల్లి సీఐగా పదవి బాధ్యతలు చేపట్టారు. డి.శ్రీనివాసరావు ఇప్పటి వరకు నగరంలోని ఓయూ, నేరెడ్‌మెట్, ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహించారు.

సెల్‌ఫోన్ అడిగి తీసుకొని పరార్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కుటుంబ సభ్యులతో మాట్లాడాలని సెల్‌ఫోన్ అడిగి తీసుకొని పారిపోయాడో వ్యక్తి. బంజారాహిల్స్ ఉదయ్‌నగర్‌కు చెందిన జి.దినేష్ బేకరీలో పని చేస్తున్నాడు. ఈనెల 1 రాత్రి జహీరానగర్ నుంచి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన సెల్‌ఫోన్‌లో బ్యాలెన్స్ లేదని చెప్పి దినేష్‌ను ఫోన్ అడిగి తీసుకున్నాడు. మాట్లాడుతున్నట్టు నటిస్తూ సెల్‌ఫోన్ తీసుకొని పారిపోయాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఉన్నతాధికారులు

సింగరేణి క్వార్టర్ కేటాయించాలి

బేగంపేట : కొత్తగూడెంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఒక ఆఫీసు కావాలని, అయితే ఆఫీసును ఏర్పా టు చేసుకునే ఆర్థికస్తోమత లేకపోవడంతో ఖాళీగా ఉన్న సిం గరేణి క్వార్టర్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య శుక్రవారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఫాస్ట్ డ్రైవ్.. లాస్ట్ డ్రైవ్ కావొచ్చు

- యువతకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన

ఖైరతాబాద్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఉజ్వల భవిత ఉన్న విద్యార్థులు వాహనాలు నడిపే సమయంలో సంయమనం పాటించాలని, ఇంట్లో తమ వారు వేచి చూస్తారనే ఆలోచనతో ఉండాలని ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం లక్డీకాపూల్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) కళాశాల విద్యార్థులకు టీటీఐ ఏసీపీ శంకర్‌రాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. దీనికి సెంట్రల్ జోన్ ట్రాఫిక్ అదనపు డీసీపీ మహమ్మద్ షాకీర్‌హుస్సేన్ అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. యువత ఎక్కువగా ఓవర్‌స్పీడ్, రాంగ్‌రూట్, సెల్ ఫోన్ డ్రైవ్‌లె చేస్తున్నారని, రేసింగ్‌లు, స్టంట్‌లు చేస్తూ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే కలిగే నష్టాలపై ఏసీపీ శంకర్‌రాజ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. సెంట్రల్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ ఎన్‌బి రత్నం, సైఫాబాద్ ట్రాఫిక్ సీఐ రాజశేఖర్, ప్రిన్సిపల్ కె.రఘువీర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ యూనియన్ నేతలపై వేటు

అధ్యక్షుడిగా రాంబాబు తొలగింపు.. రాజిరెడ్డి ఎన్నిక



వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ కార్మిక విభాగం నేతలపై వేటు పడింది. వాటర్‌బోర్డులో గుర్తింపు యూనియన్‌గా ఉన్న వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు రాంబాబును, ప్రధాన కార్యదర్శి బీ.జైరాజ్‌ను, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పీ.నారాయణలను తొలగిస్తున్నట్లు ఆ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్ణయించింది. యూనియన్ అధ్యక్షుడిగా శ్రమశక్తి అవార్డు గ్రహీత కే.రాజిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా మహ్మద్ జహంగీర్, ప్రధాన కార్యదర్శి ఈ.చంద్రశేఖర్, సలహాదారులుగా మహ్మద్ షకీల్, టీవీ లక్ష్మణ్‌కుమార్, జీ.విశ్వనాథం, కోశాధికారిగా బీ.శ్రీనివాస్‌లతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా 12 మంది, చీఫ్ వైస్ ప్రెసిడెంట్లుగా 18 మందిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. బీఆర్‌ఎస్ కార్మిక విభాగానికి చెందిన ఆ ముగ్గురు నేతలు మినహా మిగతా కమిటీ మొత్తం కొనసాగుతుందని, కొత్తగా ఎన్నికైన యూనియన్ నేతలను వాటర్‌బోర్డు గుర్తింపు సంఘంగా గుర్తించాలంటూ ఈ మేరకు సీఎం కార్యాలయంతో పా టు కార్మిక శాఖ మంత్రి, కమిషనర్, జాయింట్ కమిషనర్, వాటర్‌బోర్డు ఎండీ తదితరులకు లేఖ అందజే సినట్టు యూనియన్ అధ్యక్షుడు కే.రాజిరెడ్డి తెలిపారు. ఇక నుంచి తమ యూనియన్‌లో ఏ రాజకీయ పార్టీ యూనియన్ల నేతలు ఉండరని, వాటర్‌బోర్డు ఉద్యోగులు, కార్మికులతోనే గుర్తింపు యూనియన్ కొనసాగుతుందని రాజిరెడ్డి ప్రకటించారు.

'సంస్కార్' విద్యార్థుల సందడి



ఎర్రగడ్డ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని సంస్కార్ ది లైవ్ స్కూల్ చిన్నారులు శుక్రవారం కృష్ణకాంత్ పార్కులో సందడి చేశారు. విహారయాత్రలో భాగంగా చిన్నారులు కృష్ణ కాంత్ పార్కును పూర్తిగా తిరిగి ఆడి, పాడి ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా స్కూల్ ఫౌండర్, సీఈవో ఏ మోహనవంశీ మాట్లాడుతూ.. విద్యార్థుల విజ్ఞానానికి పదును పెట్టేందుకు ఇలాంటి విజ్ఞాన, విహార యాత్రలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. విజ్ఞానయాత్రలో భాగంగా బిర్లా సైన్స్ ప్లానిటోరియం, పంటలు ఎలా పండుతాయి అని తెలుసుకోవడానికి పొలాలను సందర్శించడంతో పాటు సైన్స్ ఎగ్జిబిషన్, మోడల్ రైతు బజార్లను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఏ మధుమతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన మాఫీ ఇనాం భూమి..

- రోడ్డు పాలైన ఓ కుటుంబం

తిరుమలగిరి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): నిజాం పాలనలో వెట్టిచాకిరి చేస్తున్న రెండు కుటుంబాలను గుర్తించి కంటోన్మెంట్ బొల్లారంలో 30 గుంటల వ్యవసాయ (కుష్కి) మాఫీ ఇనాం భూమిని డప్పు నర్సయ్య, కొమ్ము బాలయ్యకు అప్పటి ప్రభుత్వం ఇచ్చింది. 30 గుంటల భూమిని ఇరువురు 15 గుంటలుగా గెట్టు ఏర్పాటు చేసుకొని పంచుకున్నారు. అందులో ఒకరైనా నర్సయ్యకు వారసులు లేకపోవడంతో భూమిలో కౌలుదారుడుగా ఉన్న మైసయ్య రియల్టర్లకు 15 గుంటల భూమిని అమ్మివేశాడు. కొమ్ము బాలయ్య భూమిని కొంతమంది రియల్టర్లు కబ్జా చేశారని ఆయన వారసుడు కొమ్ము రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కాగా తమ భూమిని కబ్జా చేశారంటూ రాజయ్య తన కుటుంబీకులతో కలిసి ఇటీవల ప్రజా పాలనలో ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు.

అదేవిధంగా గవర్నర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ మాకు ఎలాంటి న్యాయం జరగలేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన నివాసంలో ఆంధ్రజ్యోతితో కుటుంబ సభ్యులంతా మాట్లాడుతూ.. కొంత మంది భూకబ్జాదారులు తమ భూమిని కబ్జా చేశారని, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వాళ్లు వెల్లడించారు. అప్పట్లో ఈ భూమి వల్లభ్‌నగర్ మండల కార్యాలయ పరిధిలో ఉండేదని, ఒక అధికారి కబ్జాదారులతో కుమ్మక్కై వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసారని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తాము పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కూడా కబ్జాదారులకు మద్దతు తెలుపుతూ మాపైన కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమి తమకు అప్పగించాలని వారు అధికారులను కోరారు.

హత్యాయత్నం కేసులో నిందితుడికి జైలు, జరిమానా

రంగారెడ్డి కోర్టులు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): హత్యాయత్నం కేసులో నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.4వేలు జరిమానా విధిస్తూ రెండవ అదనపు సెషన్స్ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి.. బాధితుడు సయ్యద్ అక్బర్ మోహెది బాఖిరి 2023 జూన్ 19న రాత్రి 9.30 గంటల సమయంలో అత్తాపూర్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎం సెంటర్‌లో డబ్బులు తీసుకుని బయటకు వస్తుండగా మన్‌ప్రీత్‌సింగ్(19)ని పక్కకు జరుగు అని కోరగా గొడవకు దిగాడు. నాకు చెప్పడానికి నువ్వెవరు అతనిని చంపుతానని బెదిరించాడు. బాధితుడు ఇంటికి వెళ్తుండగా నిందితుడు తల్వార్‌తో విచక్షణారహితంగా దాడిచేశాడు. దాడిలో బాఖిరికి రక్తస్రావమవడంతోపాటు ఎడమ కన్ను చూపు పోయింది. బాధితుడు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సాక్ష్యాధారాలతో కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. సాక్షులను విచారించిన రెండవ అదనపు సెషన్స్ న్యాయమూర్తి నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.4వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

బల్కంపేటలో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

- యూటర్న్ చేస్తున్న కారును ఢీకొట్టిన బైక్
- ఒకరు మృతి.. మరొకరికి తీవ్రమైనగాయాలు



మృతి చెందిన రాబిన్

అమీర్‌పేట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): బల్కంపేటలో గురువారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. యూటర్న్ తీసుకుంటున్న కారును పల్సర్ బైకుపై వస్తున్న రాబిన్(24) ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హరిచరణ్ తేజా(23) అనే మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నేచర్ క్యూర్ ఆసుపత్రి సమీపంలో ఉంటున్న ఫిరోజ్ అమీర్‌పేట సత్యం టాకీస్‌లో సెకండ్ షో సినిమా చూసి రాత్రి 12.30 గంటలకు కారులో బల్కంపేట మీదుగా వెళ్తూ సాయిబాబా టెంపుల్ వద్ద యూటర్న్ తీసుకుంటున్నాడు. ఫతేనగర్ నుంచి ఎస్ఆర్‌నగర్ వైపు పల్సర్ వాహనంపై వస్తున రాబిన్ కారును ఢీ కొట్టారు. బైక్ నడుపుతున్న రాబిన్ తలను బలమైన గాయం తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఇది గమనించి స్థానికులు 108 సమాచారం ఇచ్చారు. వెంటనే చేరుకున్న సిబ్బంది. ప్రథమ చికిత్స చేసి రాబిన్‌తో పాటు గాయపడ్డ హరిచరణ్ తేజాను సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్లు రాబిన్‌ను పరిక్షించి ప్రమాదం జరిగిన చోటే మరిణించినట్లు ధ్రువీకరించారు. గాయపడ్డ హరిచరణ్‌కు చికిత్స అందిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికి చెందన యువకులు బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం కోసం వెతుకుతున్నారు. మృతుడి తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

వృద్ధురాలి అదృశ్యం



అదృశ్యమైన నిర్మల

బర్కత్‌పుర, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): గుంతకల్లు నుంచి నగరానికి వచ్చిన వృద్ధురాలు అదృశ్యమైంది. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. గుంతకల్లుకు చెందిన ఎస్.వినోద్ బోరబండ మోతీనగర్‌లో నివసిస్తున్నాడు. గుంతకల్లు వెళ్లిన అతడు తల్లి ఎస్.నిర్మల(60)ను తీసుకొని ప్యాసింజర్ రైలులో జనవరి 31వ తేదీ సాయంత్రం 5గంటలకు కాచిగూడ రైల్వేస్టేషన్ చేరుకున్నారు. తల్లిని ప్లాట్‌ఫారం ఒకటి వద్ద కూర్చోబెట్టి ఎంఎంటీఎస్ టికెట్ తీసుకురావడానికి అతడు వెళ్లాడు. వినోద్ కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి చూడగా తల్లి కనిపించలేదు. నిర్మల ఆచూకీ లభించకపోవడంతో కాచిగూడ రైల్వే పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. సీసీ ఫుటేజీలు పరిశీలించగా మరో రైలు ఎక్కి వెళ్లినట్లు ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.